క్లుప్తంగా

ఉత్తమ టీచర్‌కు సత్కారం

బి.కొత్తకోట : స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గణితశాస్త్రం టీచర్‌గా పని చేస్తున్న డి.భాస్కర్‌రెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. శుక్రవారం స్థానిక భవిత కేంద్రంలో ఎంఈవోలు రెడ్డిశేఖర్, భీమేశ్వరాచారి ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో పీఈటీ తాజ్‌బాషా, ఎమ్మార్సీ సిబ్బంది నరసింహులు, ఆదినారాయణ, ఉబేదుల్లా, బాలాజీ, రమేష్ పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటు సమాచారం అందించాలి

కలకడ : మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాలపై సమాచారం ఆయా గ్రామ కమిటీల సభ్యులు పోలీసులకు అందించాలని సీఐ గురునాథ, ఎస్‌ఐ రామాంజినేయులు తెలిపారు. విగ్రహాల ఏర్పాటు మొదలు, పూజలు, రోజువారి కార్యక్రమాలు, నిమజ్జనం రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులే బాధ్యత తీసుకోవాలన్నారు.

11న జాబ్ మేళా

తంబళ్లపల్లె : స్థానిక టీఎన్ వెంకటసుబ్బారెడ్డి మోమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 11వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరిక్రిష్ణా రావు, ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ చదివిన యువకులు జాబ్‌మేళాకు హాజరు కావాలన్నారు. 18 సంవత్సరాల పైబడిన వారు అర్హులన్నారు. ఆసక్తిగల యువకులు బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

జలజకుమారికి డాక్టరేట్



మదనపల్లె సిటీ : స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌విభాగానికి చెందిన అధ్యాపకురాలు బి.జలజకుమారికి డాక్టరేట్ అందుకున్నారు. అడ్వాన్స్‌మెంట్ ఇన్ డాక్యుమెంట్ సిమిలేటరీ అండ్ సెంటిమెంట్ అనాలసిస్ ఫర్ రీజినల్ లాంగ్వేజ్ డాక్యుమెంట్ అనే అంశంపై రీసర్చ్ చేశారు. దీనిని కాకినాడ జేఎన్‌టీయూకు సమర్పించారు. జలజకుమారిని కాలేజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రెసిడెంట్ నాగమల్లారెడ్డి, చైర్మన్ రామమోహన్‌రెడ్డి,ప్రిన్సిపాల్ సతీష్, అధ్యాపకులు అభినందించారు.

In the court of the Prl Senior civil judge of Madanapalle
H.M.O.P.No 92/2024
K. SANDYA ...Petitioner
V/s
K. SUBRAMANYAM ...Respondent
Notice to Respondent
To:
K.Subramanyam s/o Venkataramana
1-15, Basinikonda colony
Madanapalle.
Please take notice that the above petitioner filed the above case for grant of Decree of Divorce against you, and the said matter is posted to **15-10-2024** for your appearance by 10-30 A.M. either in person or through pleader, and if you fails to appear, the matter will be decided Expartly.
// By order of the court //
(SURABHI RAMA GOPAL RAO)
Advocate; Madanapalle

ఉత్సాహంగా వినాయక చవితికి ఏర్పాట్లు



పీలేరులో పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న ప్రజలు

పీలేరు రూరల్ : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పీలేరులో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతి ఏటా పీలేరులో పెద్ద ఎత్తున వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడు పీలేరు పట్టణంలో 100కు పైగా గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. పట్టణంలో ఎక్కడ చూసినా విగ్రహాల ఏర్పాటుకు చలువు పందిళ్లు, విద్యుత్ దీపాల అలంకరణ తదితర పనుల్లో యువత నిమగ్నమయ్యారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎల్‌బీఎస్ రోడ్డు మార్గంలో పూజా సామాగ్రి కొనుగోలుకు భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున రావడంతో సందడి నెలకొంది.

మట్టి వినాయకులను పూజిద్దాం

పీలేరు : మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందామని సాయిబాబా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ప్రభాకర్‌రాజు, శ్రీనివాసులు, వీరయ్య, రాజ అన్నారు. వినాయక ఉత్సవాల్లో భాగంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ఏడాదికి 2 వేల విగ్రహాలు చొప్పున మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కంభం భాస్కర్‌రెడ్డి, లక్ష్మీకర్‌రాజు, కలప రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా చవితి సంబరాలు

కలికిరి : వినాయక చవితి పర్వదినం సందర్భంగా పట్టణం భక్తుల కోలాహలం నెలకొంది. కొనుగోలు చేసిన వినాయక విగ్రహాలను గ్రామాలకు తరలిస్తున్న యువత కేరింతలు, మరో పక్క పూజా సామగ్రి కోసం ఎగబడ్డారు. సాధారణంగా కిలో రూ.30 నుంచి రూ.100 వరకు పలికే పూలు రూ.120 నుంచి రూ.500 వరకు ధరలు పలికాయి. పట్టణ వీధులు, గ్రామాలలో వినాయకున్ని కొలువు దీర్చడానికి సుందరంగా పిందిళ్లు ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం నుంచి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించనున్నారు.

మట్టి వినాయక ప్రతిమలు వితరణ

వినాయక చవితి సందర్భంగా కలికిరి సేవా సంకల్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. స్థానిక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో ఆలయ ధర్మకర్త అశోక్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా మహిళలకు మట్టి ప్రతిమలను అందజేశారు.

విగ్రహాలు వితరణ

మండలంలోని రెడ్డివారిపల్లి గ్రామం అండేకురవపల్లికి చెందిన చార్టెడ్ అకౌంటెంట్ ఎస్.దినకర్ కలికిరి చుట్టు పక్కల గ్రామస్తులకు సుమారు రూ.3లక్షలు విలువ చేసే 13 వినాయక విగ్రహాలను అందచేసి భక్తిని చాటుకున్నాడు. మాజీ సర్పంచ్ లక్ష్మీకర్‌రెడ్డి, చంద్రకుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఆయా గ్రామస్తుకు విగ్రహాలను శుక్రవారం అందజేశారు.

బి.కొత్తకోటలో..

బి.కొత్తకోట : మండలంలోని బడికాయపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఎమ్మార్సీ సిబ్బంది తయారు చేసిన మట్టి గణపతులను తయారు చేశారు. వీటిని శుక్రవారం సర్పంచు ఆదెప్ప, ఎంఈవో రెడ్డిశేఖర్, పంచాయతీ కార్యదర్శి పద్మజలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఇళ్లలో కొలువుదీర్చేందుకు విద్యార్థులకు పంపిణీ చేశారు. మట్టి గణపతులు వినియోగించడం ద్వారా పర్యావరణం కాపాడుకోవచ్చునని ఏఈఓ తెలిపారు.

మట్టి గణపతులు పర్యావరణానికి మేలు

కురబలకోట : వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులు వినియోగించడం పర్యావరణానికి శ్రేయస్కరమని అంగళ్లలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ అన్నారు. వినాయక చవితిని పురష్కరించుకుని కళాశాలలో శుక్రవారం సోషల్ రెస్పాన్సిబుల్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల తయారీ పోటీలు నిర్వహించారు. మట్టి ప్రాధాన్యతను గుర్తించి మట్టితో చేసిన వినాయక ప్రతిమలను వాడాలన్నారు. ప్రకృతి ప్రేమికులు, పర్యావరణ సంరక్షకులు విధిగా మట్టి వినాయక ప్రతిమలను ఇష్టపడతారన్నారు. మట్టి ప్రతిమలు తయారు చేసిన వారికి బహుమతులు అందజేశారు.

పూలు, పండ్ల ధరలకు రెక్కలు

కలకడ : చవితి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించడానికి విగ్రహాలను జై గణేష, జైజై గణేష అంటూ తరలించారు. వినాయక విగ్రహాల వద్ద పూజలు నిర్వహించడానికి భక్తులు శుక్రవారం కలకడలోని పండ్లు, పూల దుకాణాలవద్ద బారులు తీరారు. దీంతో దుకాణాల వద్ద అధికంగా భక్తుల సందడి నెలకొంది. పండ్లు, పూలకు సాధారణ ధర కంటే రెటింపు ధరలకు వ్యాపారులు విక్రయించారు.

క్రమశిక్షణతో దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలి

జడ్జి ఉమర్ ఫరూక్

తంబళ్లపల్లి : క్రమశిక్షణతో చదివి దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని మండల న్యాయ సేవా సంఘ అధ్యక్షులు, తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఉమర్ ఫరూక్ అన్నారు. తంబళ్లపల్లి మండల కేంద్రలోని ఎస్టీ గురుకుల పాఠశాలను శుక్రవారం న్యాయాధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులతో కలసి ప్రార్థన చేశారు. అనంతరం పాఠశాల మొత్తం కలియ తిరిగి పాఠశాలలో తరగతి గదులు, పిల్లలకు అందుతున్న సౌకర్యాలు, భోజనం, విద్యాబోధన పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి విద్యా సామర్థ్యాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉదయం, సాయంత్రం వేళల్లో లో ఓల్టేజ్ సమస్య ఎక్కువగా ఉందని, మంచినీటి శుద్ధి యంత్రం(ఆర్‌ఓ ప్లాంట్) పాడైందని విద్యార్థులు, ఉపాధ్యాయులు సమస్యలను న్యాయాధికారి దృష్టికి తెచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని న్యాయాధికారి హామీ ఇచ్చారు. పాఠశాల నుంచి పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీల్లో రాణిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ షబానా, కోర్టు సిబ్బంది ఖాదర్ వల్లి,నూర్జహాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఖైదీలకు ఆరోగ్య పరీక్షలు

పీలేరు : పీలేరు లయన్స్‌క్లబ్, ఐఎంఏ ఆధ్వర్యంలో స్థానిక సబ్‌జైలులో ఉంటున్న ఖైదీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం సబ్‌జైలులోని ఖైదీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సమస్యలున్నవారిని గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ ఈశ్వరసురేంద్ర, డాక్టర్ శ్రీనివాసగుప్తా, డాక్టర్ శ్రీనివాసనాయక్, డాక్టర్ అబీద్‌ఖాన్, డాక్టర్ భరత్, డాక్టర్ యల్లయ్య, డాక్టర్ ఉదయ్‌కిరణ్ వైద్యసేవలందించారు. కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటిండెంట్ చంద్రశేఖర్, లయన్స్‌క్లబ్ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, పామిడి మహేష్, విజయ్, భాస్కర్‌రెడ్డి, చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.







గిరిజనులకు పక్కా ఇళ్లు మంజూరు చేయాలి

కేవీపల్లె : మండలంలోని మఠంపల్లె పంచాయతీ కలికిరివాండ్లపల్లెలో గుడిసెల్లో నివాసం ఉంటున్న గిరిజనులకు పక్కా ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్ కోరారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గిరిజనులతో కలసి నిరసన తెలిపారు. అనంతరం ఆర్‌ఐ భార్గవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన కుటుంబాలు ప్లాస్టిక్ పట్టలతో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. గిరిజనులు ఈతాకులు కొనుకొచ్చి పుడకలు, చీపురు కట్టలు తయారు చేసుకుంటూ తద్వారా వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం గిరిజనులకు ఇళ్లు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. ఈ ప్రభుత్వం అయినా స్పందించి గిరిజనులకు పక్కా ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు శ్రీనివాసులు, గిరిజనులు చెంగన్న, దొర, రవి, సౌజన్య, కమలమ్మ, అంజలి, జ్యోతి, చెంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కలకడ : వర్షాకాలంలో వ్యాపించే అంటువ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎర్రకోటపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎనుగొండపాళ్యం పంచాయతీ దిగువ పాళ్యం ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి ఆరోగ్య సూత్రాలను తెలియజేశారు. గర్భిణులు, కిశోరబాలికలు, బాలింతలు రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఐరన్ ఎక్కువగా ఉన్న బెల్లం చిక్కీలు, గోగాకు పప్పు, బీట్రూట్ తాలింపు, బెల్లంతో చేసిన పిండి వంటలు, మునగాకు, దానిమ్మ, ఆకుకూరలు, పాలు, కోడిగుడ్లు, మొలకెత్తు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ జయరామయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది అశ్విని, లక్ష్మి, హైమావతి, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం

గుర్రంకొండ : గంజాయిపై ఉక్కుపాదం మోపుతామని వాల్మీకిపురం సీఐ ప్రసాద్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో గంజాయి విక్రయించే ముఠా సభ్యులపై ఇప్పటికే గట్టి నిఘా ఉంచామని, త్వరలోనే చర్యలు ఉంటాయన్నారు. మండలంలో శాంతిభద్రతలకు భంగం కలిగించేవారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. కోడిపందేలు, జూదం నిర్వహించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొంటామన్నారు. గుర్రంకొండ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టామన్నారు. విద్యాలయాల వద్ద ర్యాగింగ్‌కు పాల్పడే ఆకతాయిలపైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎస్‌ఐ మధు రామచంద్రుడు, ఏఎస్‌ఐ నరసింహులు, హెడ్‌కానిస్టేబుళ్లు రమణ, బాల, జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.







హిందూ సంప్రదాయాలను పాటించాలి

కలికిరి : పాశ్చాత్య సంప్రదాయాల పోకడలను మాని హిందూ సంప్రదాయాలను పాటించాలని అభయ హిందూ సేన వ్యవస్థాపకులు శ్రీరాధామనోహర్ దాస్ పిలుపునిచ్చారు. స్థానిక సోమేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి హిందూ ఐక్యత సభ నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ప్రసంగిస్తూ నేటి భారతదేశంలో హిందూ సంప్రదాయం, సంస్కృతి కనుమరుగయ్యే స్థితి నెలకొంటోందని, ఇప్పటికైనా ప్రాచీన సంప్రదాయాలను కాపాడుకోకపోతే భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివకుమార్ శాస్త్రి, విశ్వహిందూ పరిషత్ సభ్యులు మహేష్, ప్రతాప్‌రాజు, అజయ్‌కుమార్, శివకుమార్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

వాల్మీకిపురం : క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సత్యసాయి జిల్లా తనకల్లు ఎస్‌ఐ ధరణి బాబు అన్నారు. శుక్రవారం స్థానిక జీవీఎస్‌సీఎస్ క్రికెట్ గ్రౌండ్‌లో మదనపల్లి డివిజన్ అండర్ 14 జిల్లా ప్రాబబుల్స్ ట్రయిల్స్ క్రికెట్ మ్యాచ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రికెట్ మ్యాచ్ ప్రారంభించి ఆయన మాట్లాడారు. గెలుపు, ఓటమి సర్వసాధారణమన్నారు. సమష్టిగా జట్టు విజయానికి అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీడీసీఏ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ కుమార్, శ్రీనివాసులు, కోచ్ సునీల్ కుమార్, గ్రౌండ్ ఇంఛార్జ్ మహమ్మద్ షాహీద్, భరత్, సీనియర్ క్రీడాకారులు ఖాదర్ బాబా, రామక్రిష్ణ, పఠాన్, తదితరులు పాల్గొన్నారు.

సమష్టిగా పనిచేసి సంస్థకు మంచి పేరు తీసుకురావాలి

మదనపల్లె సిటీ: సమష్టిగా పనిచేసి ఆర్టీసీ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని మదనపల్లె ఆర్టీసీ-1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం డిపో కార్యాలయంలో ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఆగస్టులో ఓఆర్‌లో 72.46 సాధించి రీజియన్‌లో మొదటి స్థానం, కెఎంపిఎల్‌లో 5.38 సాధించి రీజియన్‌లో రెండో స్థానం నిలిచినట్లు తెలిపారు. ఈపీకెలో నాగరాజ, సి.ప్రభాకర్, పి.ఆర్.బాషా, అత్యధిక టార్గెట్‌లో మల్లికార్జున, ఎస్.ఆర్.సాహెబ్, లీలావతమ్మ, అత్యధిక డీజిల్ ఆదా చేసిన వారిలో ఎం.ఆర్.రామకృష్ణ, జెసి క్రిష్ణయ్య,మెకానిక్ విభాగంలో ఉదయకుమార్‌లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐ రేవతి,ఎంఎఫ్ రవి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన అవసరం

పీలేరు : హెచ్ఐవీ /ఎయిడ్స్ నివారణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని కోర్ సంస్థ సభ్యులు అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ, కోర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.



